క్లుప్తంగా

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న భక్తులు

మొయినాబాద్: మున్సిపల్ పరిధిలోని సురంగల్‌లో అయ్యప్ప జన్మదినం సందర్భంగా సోమవారం అయ్యప్ప పడిపూజను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో భక్తులు విజయ్‌గౌడ్, యాదయ్య, అంజియాదవ్, కుమార్, శోభన్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, శ్రీకాంత్, మహేశ్, శ్రీనివాస్, మహేందర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

షాద్‌నగర్: పట్టణంలోని పరిగి రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నేత మంగ మధు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, నాయకులు కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, శివ శంకర్, దంగు శ్రీనివాస్‌యాదవ్, అప్పి, తుపాకుల శేఖర్, బాల్‌రాజ్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలోకి..



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

చేవెళ్ల: బీజేపీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా మారిందని పార్టీ మండల అధ్యక్షుడు అనంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆలూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు బీజేపీలో చేరారు. వారికి మండల నాయకులు అనంత్‌రెడ్డి, డాక్టర్ వైభవ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో నమ్మకం వచ్చిందన్నారు. రాష్ట్రంలో రాబో యేది బీజేపీయేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుమోహన్‌రెడ్డి, కుమ్మరి కృష్ణ, అంజనేయులు, మాణిక్యం, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్



ఎమ్మెల్యే కాలె యాదయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రీనివాస్‌గౌడ్

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపాలిటీ నూ తన అధ్యక్షుడిగా పలుగుట్ట గ్రామానికి చెందిన బి.శ్రీనివాస్‌గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కాలె యాదయ్యను ఆయన నివాసంలో శ్రీనివాస్‌గౌడ్ కలిసి సన్మానించి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. నూతన మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యేకు, పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మంద కృష్ణ మాదిగకు సన్మానం



మంద కృష్ణ మాదిగను సన్మానిస్తున్న పీఏసీఎస్ మాజీ చైర్మన్ విఠల్ తదితరులు

నందిగామ: మండల పరిధిలోని చేగూరులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను చేగూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ మామిళ్ల విఠల్ సోమవారం ఘనంగా సన్మానించారు. మండలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న మంద కృష్ణ విఠల్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తుల ఆధ్వర్యంలో మంద కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి యోగ క్షేమాలు తెలుసుకున్నట్లు తెలిపారు.

కల్యాణం.. వైభోగం

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

- భారీగా తరలివచ్చిన భక్తులు

కేశంపేట: మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఎల్గనమోని అంజయ్యయాదవ్, మాజీ ఎంపీపీ ఎల్గనమోని రవీందర్‌యాదవ్ దంపతులు కూర్చొని స్వామివారి కల్యాణ వేడుకను వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనుల పండువగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వేడుకను తిలకించారు. గ్రామస్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు, భక్తులు భారీగా హాజరయ్యారు. కల్యాణోత్సవం అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో పాటుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు



కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే సమాజంలో అందరికీ గౌరవం దక్కుతుందని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



షాబాద్‌లో నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు



శంకర్‌పల్లి: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



కొత్తూరు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



చేవెళ్ల: ఆలూరులో..



చేవెళ్ల: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు



కేశంపేట: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు



షాద్‌నగర్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మొయినాబాద్: అజీజ్‌నగర్ పాత చౌరస్తా వద్ద..



కేశంపేట: మండల కేంద్రంలో..



షాబాద్: తాళ్లపల్లిలో..



నందిగామ: మండల కేంద్రంలో..



కొందుర్గు: శ్రీరంగాపూర్‌లో..



చేవెళ్లలో..



మొయినాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మొయినాబాద్‌రూరల్: సజ్జన్‌పల్లిలో..

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సన్నబియ్యంతో వండిన భోజనం తింటున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

కొత్తూరు: అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, పలువురు నాయకులతో కలిసి ఆయన పట్టణంలోని ఎస్సీ కాలనీలో పర్యటించారు. అనంతరం కాలనీలో ఉన్న ఇస్తారి ఇంట్లో ప్రభుత్వం నుంచి సరఫరా అయిన సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. అంతేకాకుండా బియ్యం నాణ్యతపై ఆయన పలువురిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న అర్హులందరికీ రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా నాణ్యతతో కూడిన సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను రేషన్ డీలర్లు సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయడంతో పాటు తూకంలో ఎలాంటి అక్రమాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందిన దాఖలాలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాక్షేత్రంలోనే సభలు నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, జగన్, సురేందర్, శివశంకర్‌గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి

పంచాయతీ కార్యదర్శి తేజస్విని



గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి తేజస్విని

షాద్‌నగర్: ప్రజలందరి భాగస్వామ్యంతోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని పంచాయతీ కార్యదర్శి తేజస్విని అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి తేజస్విని ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు-పరిష్కార మార్గాలపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం తేజస్విని మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాటు, సంపూర్ణ పారిశుద్ధ్యం, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా ఐకమత్యంతో ఏకతాటిపైకి వచ్చినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ మాజీ సభ్యులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘం నాయకురాలు, ఆశవర్కర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్



పోర్టల్ ఆవిష్కరణ ప్రత్యక్ష ప్రచారాన్ని వీక్షిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్

షాబాద్: రైతు సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి సరికొత్త పోర్టల్ ఆవిష్కరణ ప్రత్యక్ష ప్రచారాన్ని ఆయన నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో భూ భారతి సరికొత్త పోర్టల్‌ను నగరంలోని శిల్పకళా వేదికలో లాంఛనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పోర్టల్ భూ సమస్యల పరిష్కారం, లావాదేవీల సమాచారాన్ని రైతులు, ప్రజలకు సులభంగా అందించడమే లక్ష్యంగా రూపొందించారన్నారు. ప్రారంభ దశలో మూడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసి ప్రజల సూచనల ఆధారంగా పోర్టల్‌ను మెరుగుపరచనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకటేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అశోక్, మాజీ సర్పంచ్‌లు జనార్దన్‌రెడ్డి, ఖాజామీయా, శ్రీనివాస్‌గౌడ్, లింగం, శేఖర్‌రెడ్డి, మునగపాటి నర్సింలు, నాయకులు స్వామి, అశోక్, యాదయ్య, నర్సింలు, రాహుల్, శేఖర్, సుభాశ్‌రెడ్డి, శ్రీనివాస్, గౌరీశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, రాఘవేందర్, రైతులు తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి



అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న జంగయ్య, నాయకులు

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహేశ్

షాబాద్: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రస్తుత సమాజంలో అందరికీ గౌరవం దక్కుతుందని, ఆయన స్ఫూర్తితో అందరూ ముందుకెళ్లాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లి మహేశ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని సూచించారు. ఆత్మగౌరవమే ఆస్తిగా కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంతోనే నేడు అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నాని, అన్ని కులాలకు సమాన హక్కులు దక్కాయని కొనియాడారు. కార్యక్రమంలో అంబేడ్కర్ జాతీయ అవార్డు గ్రహీత మల్లి వెంకటేశ్, మాజీ ఉపసర్పంచ్ రఘురాం, నాయకులు మల్లి మధుకుమార్, నారాయణ, మల్లేశ్, ప్రవీణ్, రమేశ్, ప్రశాంత్, ఆనంద్, రాకేశ్, శ్రీశైలం, పాండు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ముగ్గు పోశారు..
నిర్మాణం మరిచారు

ముందుకుసాగని మోడల్ ఇళ్ల నిర్మాణం

- పైలెట్ ప్రాజెక్టు గ్రామాల్లోనూ నిలిచిన ఇందిరమ్మ ఇళ్ల పనులు

షాబాద్: పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం మండలానికో మోడల్ భవనం నిర్మించాలనే లక్ష్యంతో చేపట్టిన నిర్మాణ పనులు మచ్చుకైనా కనిపించడం లేదు. కేవలం అధికారులు ఆర్భాటాలతో షాబాద్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అధికారులు గుర్తించి ముగ్గుపోసి చేతులు దులుపుకున్నారు. ఇంతవరకు ఆ స్థలంలో ఎలాంటి పనులు సాగడం లేదు. మండల కేంద్రంలో పరిస్థితి ఇలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పథకాలు ఎంత మేరకు కొనసాగుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామాన్ని అధికారులు ఎంపిక చేశారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 74 దరఖాస్తులు రాగా, అందులో 7 మంది లబ్ధిదారులు బేస్మెంట్ వరకు పనులు చేశారు. 16 మంది లబ్ధిదారులు ముగ్గులు పోశారు. మిగతావారు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం నిర్లక్ష్యంగానే కొనసాగుతోంది.



షాబాద్‌లో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన స్థలం ఇదే